క్లుప్తంగా

రేపు జాబ్‌మేళా

జూలపల్లి: ఈనెల 30న నిరుద్యోగులైన యువతకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ తెలిపారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ చదవిన 20 ఏళ్లు దాటని యువకులకు హైదరాబాద్‌లోని ఎంఎస్ఎన్ ల్యాబ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఎంపికైన యువకులకు నెలకు రూ.15వేల జీతంతోపాటు ఉచిత నివాసం, భోజనముంటుందన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ఈనెల 30న ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంపెనీవారు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఐఫోన్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజ, టాస్క్ మెంటర్ ఉషారాణి తెలిపారు.

రేపు సివిల్ రైట్స్ డే

ఓదెల: కొమిర గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటలకు సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరగుతుందని తహసీల్దార్ జె.సునీత పేర్కొన్నారు. కాలనీవాసులు, ప్రజాసంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు హాజరు కావాలని సూచించారు.

30 లోపు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించండి

కమాన్‌పూర్: ఈనెల 30 లోపు ఎల్‌ఆర్‌ఎస్ గడువుందని డీఎల్‌పీవో సతీశ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించనివారు 25 శాతం రాయితీతో చెల్లించొచ్చన్నారు.

కొనసాగుతున్న సమ్మె

రామగిరి: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని మంథని జేఎన్టీయూ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె పది రోజులుగా కొనసాగుతోంది. అధ్యాపకులు మౌన దీక్ష నిర్వహించారు.

పారిశుధ్య కార్మికుల నియామకం

రామగుండం: 21వ డివిజన్ మహబూబ్‌బస్తీకాలనీలో సండే మార్కెట్ ఏరియాకు చెందిన ఓదెల రాజమౌళి సేవాసమితి చైర్మన్ రాజమౌళి తన సొంత ఖర్చులతో వేతనాలు చెల్లిస్తూ ఇద్దరు వ్యక్తులను పారిశుధ్య కార్మికులుగా నియమించారు. మోహన్, రవి అనే ఇద్దరు కాలనీలోని డ్రైనేజీలో పూడికతీత పనులు చేపట్టనున్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి, మడక, కనగర్తి గ్రామాల్లో పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. పలు వాహనాలకు జరిమానా విధించారు.

గులాబీ జెండా ఎగరాలి

గోదావరిఖని: రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు మురళీధర్‌రావు, గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, బొడ్డు రవీందర్, ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన రజతోత్సవ సభ

ఎలిగేడు: ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారని తానిపర్తి మోహన్‌రావు, బైరెడ్డి రాంరెడ్డి అన్నారు.

క్వింటాలుకు రూ.3వేలు చెల్లించాలి

ఎలిగేడు: మండలంలోని పలు గ్రామాల్లో రైతుల వద్ద నుంచి సీడ్ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న సీడ్ కంపెనీలు క్వింటాలుకు రూ.3వేలు చెల్లించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు అన్నారు. సోమవారం సుల్తాన్‌పూర్, ఎలిగేడు, ధూళికట్ట, శివపల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో సీడ్ వరి ధాన్యాన్ని పండించిన రైతులను కలిసి వారితో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలున్నారు.

రాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు ఉద్దండ నవీన్ రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో భక్తులకు నల్ల ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆలయ పునర్నిర్మాణ దాత నల్ల మనోహర్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పాటకుల అనిల్, వెంకటరమణ, మల్లేశం, ప్రసాద్, శంకరయ్య, పురోహితుడు ఆడెపెర్ల రామయ్య, భజన భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో లూప్‌లైన్ నిర్మాణాలు



లైన్ల నిర్మాణానికి నేల చదును



పట్టాలు సరి చేస్తున్న కార్మికులు

ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో కొలనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్సు రైళ్ల లూప్‌లైన్ల నిర్మాణం కోసం పనులు చకాచకా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో మూడో లైన్లు పూర్తయి రైళ్ల రద్దీ పెరగటంతో.. గూడ్సు రైళ్ల హాల్టింగ్ కోసం రైల్వే శాఖ స్థలాన్ని గుర్తించి మట్టి పనులను ముమ్మరం చేసింది. బల్లార్షా నుంచి కొత్తగూడెం, కాజీపేట్ నుంచి బల్లార్షా మధ్యలో సింగరేణి గనుల నుంచి, ఎన్టీపీసీ, కొత్తగూడెంకు బొగ్గు రవాణాను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా గూడ్సు రైళ్ల లూప్‌లైన్ల నిర్మాణాల కోసం పనులకు శ్రీకారం చుట్టింది. కొద్ది రోజుల్లో చీకురాయి బైపాస్ పనులు పూర్తి కావటంతో పెద్దపల్లికి సంబంధం లేకుండా కరీంనగర్ నుంచి నిజామాబాద్ వరకు రైళ్లు వెళ్తాయి. ఈ మేరకు రైల్వే శాఖ ఇంజినీరింగ్ అధికారులు లూప్‌లైన్ల హోల్డింగును చేపడితే మరింత రవాణా మెరగుపడుతుందని పనులను చేపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం మూడు లైన్లు బీజీ కావటంతో గూడ్సు రైళ్లను ఆయా రైల్వే స్టేషన్లలో ఆపేయాల్సి వస్తోంది. గూడ్సు లూప్ లైన్లు ఏర్పాటు కావటంతో ఇబ్బంది లేకుండా రవాణా మరింత వేగంగా జరగుతుందని పనులను ప్రారంభించింది. కొలనూర్ రైల్వే స్టేషన్ వెనకాల మట్టి పోశారు. ప్లాట్‌ఫాం తయారయ్యేందుకు సిద్ధంగా ఉంది. కంకర వేయటంతోపాటు సిమెంటు స్లీపర్లను వేసేందుకు కార్మికులతో పనులను వేగవంతం చేసింది. అదనంగా పట్టాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. కొత్తగూడెం, కాజీపేట్ నుంచి బల్లార్షా వైపు వెళ్లే గూడ్సు రైళ్ల ప్రత్యేకంగా లూప్‌లైన్ల హోల్డింగును ఏర్పాటు చేస్తోంది. దీంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లు యథావిధిగా నడవటంతోపాటు ప్యాసింజర్ రైళ్లు సమయపాలను పాటిస్తూ గమ్యం చేరుతాయని అధికారులు భావిస్తున్నారు. గూడ్సు రైళ్ల రవాణా ఎట్టి పరిస్థితుల్లో ఆగకుండా వెంటవెంట వెళ్లిపోతాయని లూప్‌లైన్ల నిర్మాణాల ఉద్దేశం. గూడ్సు రైళ్లకు లైన్లు క్లియర్ లేకపోవటంతో కొత్తగా వేస్తున్న 3 లూప్‌లైన్లలో హాల్టింగ్ చేసి తరువాత గమ్యం చేరుస్తారు. రైల్వేకు మరింత ఆదాయం పెరగటంతో పాటు రైళ్లు సమయపాలనతో గమ్యం చేరుతాయి.



రామగుండం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు



ముత్తారంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మే డే కరపత్రాలు పంపిణీ

రామగుండం: స్థానిక ఐవోసీఎల్ ఇంధన డిపో కార్మికులకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకల కరపత్రాలను పంపిణీ చేసి మే డే వేడుకలను దిగ్విజయం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, రవీందర్, సత్యం తదితరులున్నారు.

ముత్తారం: మే డేను దీక్ష దినంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు గణేశ్ అన్నారు. సోమవారం ముత్తారంలో మే డే దీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు.

గోదావరిఖని: మే డేను పోరాట దీక్ష దినంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పిలుపునిచ్చారు.

కొవ్వొత్తుల ప్రదర్శన



ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

పెద్దపల్లిరూరల్: పహల్గాంలో పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్ర చర్యను ప్రభుత్వ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ నాయకులు నిరసించారు. సోమవారం పట్టణంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు.

పెద్దపల్లి పట్టణ స్వర్ణకార సంఘ నాయకులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. సదానందం, రాజానందం, జగదీశ్ పాల్గొన్నారు.

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు యాదగిరి సత్తయ్య, వై.సారంగపాణి, మాదాసి రవీందర్, కవ్రావుల మహేశ్, వడ్డేపల్లి కుమారస్వామి, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు, నాయకులు పుప్పాల విక్రమసింహారావు, మంతెన శ్రీనివాస్, చెరుకు బుచ్చిరెడ్డి, తూముల అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉషు చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ

గోదావరిఖనిటౌన్: 3వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ జూనియర్ ఉషు చాంపియన్‌షిప్, 2వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ ఉషు చాంపియన్‌షిప్–2025 కరాటే పోటీలను సిరిసిల్ల జిల్లాలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో గోదావరిఖనికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. సాండా(ఫైటింగ్) విభాగంలో కె.విష్ణువర్ధన్ సిల్వర్, ఎస్.శ్రావ్యాంజలి గోల్డ్, వి.రుత్విక్ గోల్డ్, ఎం.హర్ష గోల్డ్, వి.సిద్ధార్థ్ గోల్డ్, ఎండీ అమానుల్లాహ్ గోల్డ్, ఎస్.సాయిశ్రీతిక్ సిల్వర్, పి.సంహిత్ సిల్వర్, వై.అరుషి సిల్వర్, డి.శ్రీమాన్, బి.ఉదంతిక, డి.హరిహరన్, బి.శ్రీహస్, శ్రీకర్ రజత పతకాలు సాధించారు. థౌలు(కటాస్) విభాగంలో సుష్మ, నవీన, వైష్ణవి, సాత్విక బంగారు పతకాలు సాధించారు.



పతకాలు సాధించిన ఖని విద్యార్థులు

సబ్ స్టేషన్‌లో పేలిన కెపాసిటర్ బ్యాంక్

రామగుండం: పట్టణంలోని అబాది రామగుండం రహదారిలో గల సబ్ స్టేషన్‌లో సోమవారం ఎండ వేడికి కెపాసిటర్ బ్యాంక్ పేలిపోయి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో సబ్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది గంట వ్యవధిలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఏటా వేసవిలో ఇలాంటి ఘటనలు సహజంగానే జరుగుతుంటాయని అధికారులు పేర్కొంటున్నారు.



పేలిన కెపాసిటర్ బ్యాంక్

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో మాక్‌డ్రిల్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో విపత్కర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. కర్మాగారంలో మెయిన్ కంట్రోల్ యూనిట్‌లో ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎమర్జెన్సీ, సెక్యూరిటీ అధికారులతో ఆర్‌ఎఫ్‌సీఎల్ సీజీఎం ఉదయ్ రాజహంస సమావేశం నిర్వహించారు. కర్మాగారంలో అమ్మోనియా లీకైన సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎమర్జెన్సీ సిబ్బందితో పది నిమిషాలపాటు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది

యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

రామగుండం: పట్టణంలోని జీరో పాయింట్ కాలనీ నుంచి మల్యాలపల్లికి వచ్చే మున్సిపల్ తాగునీటి పైపులైన్‌కు రెండుచోట్ల ఎయిర్ వాల్వ్ ఫెయిల్ కావడంతో ప్రెషర్ తగ్గి నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. మల్యాలపల్లి గ్రామస్తుడు సిరిశెట్టి సతీశ్‌గౌడ్ తాగునీటి సమస్య విషయమై ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సోమవారం కార్పొరేషన్ సాంకేతిక సిబ్బందికి తాగునీటి పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. డీఈ జమీల్, ఏఈ మీర్, సూపర్‌వైజర్ రాపోలు శశికుమార్ నూతన వాల్వులను బిగించడంతో సమస్య తీరింది.



పనులు చేపడుతున్న సిబ్బంది

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో సోమవారం ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో సురేశ్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, ప్రైమరీ వైద్యం మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఐకేపీ, వీవో ప్రతినిధులకు సూచించారు. పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, ఐకేపీ ఏపీఎం పద్మ, సీసీ రాధిక, మాజీ ఉప సర్పంచ్ దొడ్డ బాలాజీ, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ వేడుకలు

రామగుండం: పట్టణంలోని ఎస్టీకాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని తొమ్మిది కేంద్రాల నుంచి అంగన్‌వాడీ టీచర్లు హాజరు కాగా.. కేంద్రంలోని చిన్నారులకు శారీరక ఎదుగుదల, సామాజిక అంశాల స్పృహ, నూతన అంశాలపై సృజనాత్మకత పురోభివృద్ధిపై అవగాహన కల్పించారు. చిన్నారుల అకాడమిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. మల్యాలపల్లి, రహ్మత్‌నగర్, భరత్‌నగర్, ఎస్టీకాలనీ, హనుమాన్‌నగర్, ముబారక్‌నగర్, అంబేడ్కర్‌నగర్ కేంద్రాల టీచర్లు డి.రేణుక, గుర్రాల శ్రీదేవి, అతియాసుల్తానా, నీలా, మాచర్ల నీరజ, స్వరూప, కరివేద సబితా తదితరులున్నారు.



రామగుండం: ఎస్టీకాలనీలో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని డి–టైపు క్వార్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డేను టీచర్ సుజాత నిర్వహించారు.

సన్మానం

మంథని: మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, గౌరవ అధ్యక్షుడు వొల్లాల సత్యనారాయణను సోమవారం కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్ అహ్మద్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. వోడ్నాల శ్రీనివాస్, పెంటరి రాజు, ఖాజా మొహియుద్దీన్, సర్దార్ ఖాన్, ఎండీ వసియుద్దీన్ తదితరులున్నారు.

రక్తదాతకు అవార్డు

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఐసీటీసీ కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తున్న యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కట్కూరి శంకర్ మానవత వెలుగు అవార్డు అందుకున్నారు. కొన్నేళ్ల నుంచి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడంతోపాటు 23సార్లు రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాలను వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ గుర్తించి ఎంపిక చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖనిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్‌కు ఉగాది పురస్కారం–2025 గాను అవార్డును అందజేశారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక విఠల్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న మెంటమ్ బ్యూల సరళ కుమారికి జాతీయ ఆచార్య దేవోభవ అవార్డును వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందించారు. సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

మేజిక్ రాజాకు అరుదైన గౌరవం



మేజిక్ రాజాను సన్మానిస్తున్న నిర్వాహకులు

గోదావరిఖనిటౌన్: ఖని కళాకారుడు మేజిక్ రాజాకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్‌లో మెజీషియన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్నాడు మేజిక్ ఫెస్టివల్–2025 కార్యక్రమంలో మేజిక్ రాజాను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

స్తంభాలు ఏర్పాటు

సుల్తానాబాద్ రూరల్: ఈనెల 26న లూజ్ వైర్లు.. వంగిన విద్యుత్ స్తంభాలు అనే శీర్షిక సాక్షిలో ప్రచురితం కాగా.. విద్యుత్ అధికారులు స్పందించారు. సోమవారం మియ్యాపూర్‌లోని వ్యవసాయ భూముల్లో ఉన్న తీగలను సరిచేసి నూతన స్తంభాలను సిబ్బంది ఏర్పాటు చేశారు. దాదాపు పదికి పైగా స్తంభాలను ఏర్పాటు చేసినట్లు కనుకుల ఏఈ దామోదర్ తెలిపారు.

సాక్షి స్పందన





సుల్తానాబాద్: కాల్వశ్రీరాంపూర్ చౌరస్తా రోడ్డు పక్కన డ్రైనేజీ తీసి ఉంచడంతో దుర్వాసన వస్తోందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలో మురుగు నీరు వెళ్లేలా తీసివేయడంతోపాటు వెంటనే వాటిపై కప్పు వేస్తే ఎలాంటి దుర్వాసన రాదని అంటున్నారు. తీసిన రోజే పూర్తి చేయాల్సి ఉన్నా.. వారం రోజుల నుంచి అలాగే ఉంచడంతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే అధికారులు చొరవ తీసుకొని దుర్వాసన రాకుండా చూడాలని వ్యాపారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మున్సిపల్ కమిషనర్, సుల్తానాబాద్, సెల్ నంబర్: 6309532229

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

గుర్తింపు సంఘంతో సమన్వయ సమావేశం

గోదావరిఖని: గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో ఆర్జీ–2 అధికారుల సమన్వయ సమావేశం సోమవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య పలు అంశాలపై చర్చించారు. కొరివి రాజ్‌కుమార్, రవీందర్, కె.రాజరత్నం, ప్రకాశ్, అన్నారావ్, బి.శ్యాంసన్, జి.సాంబశివరావ్ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు వేగవంతం చేయాలి

గోదావరిఖని: చెరువులో పూడికతీత పనులు వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు ఆదేశించారు. సింగరేణి నీటి బిందువు జల సింధువులో భాగంగా సోమవారం అన్ని ఏరియాల జీఎంతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకోండి

రామగిరి: వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడాశిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 నుంచి 25 రోజులపాటు సెంటినరికాలనీ రాణి రుద్రమ దేవి క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తారన్నారు.

గోదావరిఖని: ఈనెల 30 నుంచి నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య కోరారు. యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్ కలాం స్టేడియంలో నెల రోజుల పాటు వేసవి క్రీడాశిబిరాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.

వేసవి శిక్షణ శిబిరం ఈనెల 30 నుంచి స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ తెలిపారు.

ఏఐటీయూసీతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

రామగిరి: ఏఐటీయూసీతోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని, కార్మిక హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం ఏపీ ఏలో బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచేదాకా పోరాడుదాం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాడుదామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ సీఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 30న హెడ్ ఆఫీస్ ఎదుట చేపట్టనున్న దీక్ష, మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్జీ–2 సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలో డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను సోమవారం అందజేశారు. జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో 16 మంది డిపెండెంట్లకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను ఎస్‌ఓటూ జీఎం గోపాల్‌సింగ్ అందజేశారు. కార్యక్రమంలో పర్సనల్ డీజీఎం కిరణ్‌బాబు, అధికారులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మె విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త ఒక్కరోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ గౌతమ్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు, నూతనంగా బొగ్గు గనుల ఏర్పాటు, కార్మికులకు సొంతింటి పథకం అమలు, ఫెర్క్స్‌పై టాక్స్ రిఫండ్, వీటితోపాటు కేంద్రానికి సంబంధించిన 17 డిమాండ్లను అమలు చేయాలని కోరారు. కేంద్ర కమిటీ నాయకులు వైవీరావు, ప్రకాశ్, రాజారత్నం, ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అన్నారావు, బుర్ర తిరుపతి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాజయ్య, లేనిన్, కుమారస్వామి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

జూలపల్లి: తెలుకుంటలో కుటుంబ తగాదాలతో గృహిణి ఇద్దరు పిల్లలను వదిలి వెళ్లిపోయింది. ఎస్ఐ సనత్‌కుమార్ కథనం ప్రకారం.. తెలుకుంటకు చెందిన తెలుకుంట సురేశ్‌తో సుమలత(31)కు 9 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు సంతానం. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తి గొడవలు జరుగుతున్నాయి. ఇంట్లో భర్త, పిల్లలకు చెప్పకుండా ఈనెల 25న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆచూకీ లభించకపోవడంతో సురేశ్ జూలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సుమలత

అధికారికి ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: రాంపల్లి గ్రామంలోని ఇటుక బట్టీలో వలస కూలీల పిల్లలను వెట్టిచాకిరి చేయిస్తున్నారని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కైలాసం ఉమ్మడి కరీంనగర్ కార్మిక శాఖ అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. వలస కూలీల పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేసి అక్షరాలు నేర్పించాల్సి ఉన్నా.. వారితోనూ పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు.

పరామర్శ

కమాన్‌పూర్: జూలపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మద్దూరి రమేశ్, చొప్పరి లక్ష్మి, తుంగపిండి విష్ణు ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు బండ సాయిశంకర్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్నారు. సాయికుమార్, కొండ వెంకటేశ్, అనిల్‌గౌడ్, నారాయణ, శంకర్, రామూర్తి ఉన్నారు.

ధాన్యం లారీ బోల్తా

రామగిరి: మండలంలోని రాజాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రం నుంచి కమాన్‌పూర్ మిల్లుకు వెళ్లే క్రమంలో నాగెపల్లి క్రాస్ రోడ్డు వద్ద అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా పడింది. డ్రైవర్, క్లీనర్‌లకు తృటిలో ప్రమాదం తప్పింది.

